www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 10 డిసెంబర్ 2022
5
అన్నమయ్య



సమావేశానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు

ములకలచెరువు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులు, సిబ్బందికి ఎంపిడిఒ అశ్విని నోటీసులు జారీ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. గ్రామ వాలంటీర్లకు, సచివాలయం సిబ్బందికి ప్రజాప్రతినిధులు అంటే ఏమాత్రం గౌరవం లేదని, గ్రామాల్లో చేపట్టే కార్యక్రమాల గురించి ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని సర్పంచులు వాపోయారు. స్పందించిన ఎంపిడిఒ ఇకపై వారంలో మూడు రోజులు వాలంటీర్‌కు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి సర్పంచులు, ఎంపిటిసిలకు తెలియకుండా ఏ పని చేయకూడదని వారికి వివరిస్తానని పేర్కొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు వారి వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సభలో ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు స్పందించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇకపై సమావేశానికి ఇన్‌ఛార్జి రాకుండా ఆ శాఖ అధికారులే హాజరయ్యేటట్లు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ సభ్యులకు తెలియజేశారు. సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ మాధవరెడ్డి, జడ్‌పిటిసి మోహన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'మండూస్' అలజడి

- కడప, అన్నమయ్య జిల్లాల్లో తుపాన్
- ఆందోళనలో ఉభయ జిల్లా రైతాంగం
- జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం
- జిల్లాల్లో ఎనిమిది కంట్రోల్ రూముల ఏర్పాటు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో మాండూస్ తుపాన్ ప్రభావం క్రమేణా పెరుగుతోంది. శుక్రవారం ఉదయానికి చిత్తూరు జిల్లాకు చేరుకుంది. సాయంత్రానికి అన్నమయ్య, కడప జిల్లాలకు విస్తరించింది. ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన తుపాన్ గంటగంటకూ విస్తరిస్తోంది. మరో రెండ్రోజుల పాటు తుపాన్ ప్రభావం కొనసాగే అవకాశం ఉందనే హెచ్చరికల నేపథ్యంలో రైతాంగం ఆందోళనకు గురవుతోంది. ఈనేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. కడప, అన్నమయ్య జిల్లా యంత్రాంగాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఒక్కో జిల్లాల్లో నాలుగు కంట్రోల్ రూముల చొప్పున ఏర్పాటు చేసింది. కడప జిల్లాలో కడప, బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల, అన్నమయ్య జిల్లాలో రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసింది. జిల్లా వ్యాప్తంగా పలువురు తహశీల్దార్లు, జిల్లా నీటి పారుదల శాఖ ఇంజిరింగ్ యంత్రాంగం చెరువులు, ఆనకట్టలు, నదులు, రిజర్వాయర్ల స్థితిగతులను పర్యవేక్షిస్తోంది. కడప జిల్లాలో కెసికెనాల్, బ్రహ్మసాగర్, మైలవరం, ఎస్ఆర్-1, ఎస్ఆర్-2 రిజర్వాయర్లు సహా వ్యవసాయ మోటార్‌బోర్ల కింద పెద్దఎత్తున వరి పంటను సాగు చేసింది. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో సుమారు 65 వేల ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 27,935 ఎకరాల్లో వరి పంటను సాగు చేసిన సంగతి తెలిసిందే. కడప జిల్లాలోని 65 వేల ఎకరాల్లో 25 వేల ఎకరాల్లో వరి పంట నూర్పిడి దశకు చేరుకున్నట్లు ఓ అంచనా. 40 వేల ఎకరాల్లో పంట నూర్పిడి దశలోని పొట్టదశలో ఉన్నట్లు తెలుస్తోంది. మాండస్ తుఫాన్ ప్రభావం కారణంగా వరి పంట పొట్టల్లోకి నీరు చేరితే దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపించే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అన్నమయ్య జిల్లాలోని 27,935 ఎకరాల్లో సుమారు 23 వేల ఎకరాల్లో పంట నూర్పిడి చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన నాలుగు వేల ఎకరాల్లోని వరి పంట పొట్టదశలో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఎక్కువ వర్షపాతం నమోదైతే పత్తి, బుడ్డశనగ, శనగ పంటలపై ప్రభావం చూపించే అవకాశం ఉందనే వ్యవసాయ శాఖ నిపుణులు పేర్కొనడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. కడప, అన్నమయ్య జిల్లాల వ్యాప్తంగా వరి పంట నూర్పిడి పనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో మాండస్ తుపాన్ దూసుకురావడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.



బ్రహ్మంగారిమఠంలో వరి పంట తడవకుండా పట్టలు కప్పిన రైతులు

తుపానుపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

రాయచోటి టౌన్: తుపాను కారణంగా భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. డిపిఒలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు, పొంగి పొర్లనున్న నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా సహాయక చర్యలు చేపట్టారు.

'ఉక్కు'ను సాధించే వరకూ ఐక్య పోరాటాలు

సిపిఐ పాదయాత్రలో పలువురు వక్తలు



జెండా ఊపి పాదయాత్ర ప్రారంభిస్తున్న నారాయణ

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను సాధించుకునే వరకూ ఐక్య పోరాటాలు కొనసాగిస్తామని పలురువు అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ఐక్య ఉద్యమాలు భవిష్యత్తుకు దిక్సూచిగా మారతాయని పేర్కొన్నారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామ పంచాయతీలోని కన్యతీర్థం వద్ద వైసిపి ప్రభుతం వేసిన శిలాఫలకం వద్ద నుంచి కడప కలెక్టరేట్ వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేపట్టిన పాదయాత్రను సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవన్నారు. రాయలసీమ వెనుకబడిపోతుందని చెబుతున్న ఈ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను కట్టుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి వేసిన శిలాఫలకం వద్ద గడ్డి మొలుస్తుంది కానీ పరిశ్రమ ప్రారంభం కావడం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తూ ఉక్కు పరిశ్రమలు నిర్మించడం లేదని తెలిపారు. ప్రధానమంత్రితో కానీ ఆదానితో కానీ మాట్లాడి తక్షణమే ఉక్కు పరిశ్రమ నిర్మించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రశాంతంగా పాదయాత్ర చేస్తుంటే ప్రభుత్వం ఆటంకం కలిగిస్తుందన్నారు. టిడిపి అధికారంలో ఉండి, ప్రతిపక్షంలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తే ప్రజాస్వామ్యం కావాలి కానీ ఆయన పాలనలో ఇతరులు పాదయాత్ర చేస్తే ప్రజాస్వామ్యం అవసరం లేదా అని ప్రశ్నించారు. హైకోర్టు అనుమతితో పాదయాత్ర చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రోజుల పాదయాత్రను పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఉక్కు పరిశ్రమపైన చిత్తశుద్ధి కలిగించేలా చేస్తామన్నారు."డిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. రూ.13 కోట్లపైగా ఇరిగేషన్ పనులకు కడప ఉక్కు పరిశ్రమకు పునాదిరాయిలను వేసి సమాధి రాయిలుగా చేస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసిపికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. పాదయాత్ర 5వ రోజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు మైదుకూరు నుంచి పాల్గొంటారన్నారు అన్ని పార్టీల వారు కలిసి ఉక్కు పరిశ్రమ కోసం పోరాటాలు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమకు కాంపౌండ్ గోడ కొంత, కరెంటు సబ్‌స్టేషన్ నిర్మాణం, సున్నపురాళ్లపల్లె ప్రజలకు భూమి పరిహారం తప్ప పరిశ్రమ కోసము ఏ విధమైన పని చేయలేదన్నారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.నారాయణ, టిడిపి, బిఎస్‌పి, జనసేన, కాంగ్రెస్, సిపిఐ సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలియజేశారు.

26 జిల్లాల్లోనూ ఉద్యమిస్తాం

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్ర తర్వాత రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కూడా కడప ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో పోరాటం సాగించి ఉక్కును సాధిస్తామని పాత బస్టాండ్ వద్ద సాయంత్రం నిర్వహించిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సభకు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే రాయలసీమ మొత్తం బాగుపడుతుందన్నారు. మూడున్నరేళ్ల కాలంలో రాయలసీమ కోసం ఏం చేశావని జగన్‌ను ప్రశ్నించారు. ఐదు కోట్ల మంది ప్రజలకు ముఖ్యమంత్రిగా ఉండి ప్రధానమంత్రి వద్ద అడుక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఇసుక అమ్ముకోవడం తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, టిడిపి కడప జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ప్రసంగించారు.



వర్షంలోనూ మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



వర్షంలోనూ నిరసన తెలుపుతున్న కార్మికులు

వర్షంలోనూ ఎపిఎండిసి కార్మికుల నిరసన

ప్రజాశక్తి - ఓబులవారిపల్లి

మంగంపేట బెరైటీస్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, ట్రైనీ కార్మికులు జోరు వర్షంలోనూ శుక్రవారం 18వ రోజు తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్మికులు సంస్థ అభివృద్ధికి ఇళ్లు, భూములను ఇచ్చారన్నారు. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారని, వీరందరినీ పర్మినెంట్ చేయాల్సి ఉందన్నారు. 535 మంది కార్మికులకు 12(3) అగ్రిమెంట్ ప్రకారం సక్రమంగా వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ కన్వీనర్ ఆర్.వెంకటేష్, ఎపిఎండిసి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ బండారు భాస్కర్, ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ నారదాసు సుబ్బరాయుడు, కో-కన్వీనర్ అరుణావతి, ట్రెజరర్ ఈశ్వరయ్య, నాయకులు చంద్రశేఖర్, మణి, దానమయ్య, ప్రతాప్, పెంచలయ్య, సి.ధనలక్ష్మీ, పి.రమణయ్య, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యాన శాఖ భవనానికి భూమిపూజ

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండల కేంద్రంలోని కామధేను రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థకి ఉద్యాన శాఖ ద్వారా రూ.15 లక్షల వ్యవయంతో కలెక్షన్ సెంటర్ భవన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. పెద్దమండ్యం సొసైటీ చైర్మన్ కడప మధుసూదన్‌రెడ్డి, మండల ఉద్యానశాఖ అధికారి తేజస్విని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ మండలంలోని రైతులు పండించిన పంటకు ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాల్లో తరలించు కోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పూర్ణచంద్రిక, ఎంపిటిసి జయరాం సర్పంచ్ బాషా, మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు విజయకుమార్, సచివాలయ ఉద్యానశాఖ అధికారి మల్లికార్జున, కామదేను రైతు సంస్థ బోర్డ్ చెర్మన్ శివారెడ్డి, కార్యదర్శి రెడ్డేప్పరెడ్డి, కో-శాధికారి రఘునాథ్‌రెడ్డి, సభ్యులు లక్ష్మీరెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వర, కృష్ణమూర్తిరెడ్డి, అరుణ, సిఇఒ అమరనాథ్‌రెడి పాల్గొన్నారు.

రక్తపు బొట్టు ప్రాణానికి ఆయువు పట్టు

- ఆర్‌డిఒ రంగస్వామి

ప్రజాశక్తి - రాయచోటి

నువ్విచ్చే ఒక్కొక రక్తపు బొట్టు ఇంకో ప్రాణం నిలబెట్టేందుకు ఆయువు పట్టని ఆర్డీవో రంగస్వామి అన్నారు.శుక్రవారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వార్షికోత్సవం పురస్కరించుకొని పట్టణంలో బ్యాంక్ క్లస్టర్ హెడ్ కిరణ్ కుమార్, మేనేజర్ అంకం అశోక్ రెడ్డి మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కనపర్తి శివశంకర్ రెడ్డితో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేవారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్‌డిఒ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి రక్తం అవసరం ఉన్న వారికి రక్తదానం చేసినప్పుడు కలిగే సంతృప్తి మరే ఎందులోనూ కన్పించదని చెప్పారు. బ్యాంక్ వారు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్త దానం శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. రోజూ ఎంతో మంది రక్తం అవసమవుతుందని చెప్పారు. తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పట్లు పడుతున్నారన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపడ వచ్చని తెలిపారు. అనంతరం బ్యాంక్, మానవత సభ్యులు ఆర్‌డిఒ రంగస్వామిని శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. అనంతరం బ్యాంక్ క్లస్టర్ హెడ్ కిరణ్ కుమార్, మేనేజర్ అంకం అశోక్ కుమార్ రెడ్డిని మానవత కుటుంబ సభ్యులు సన్మానించి మెమోంటో జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మానవత ట్రెజరర్ మురళీ మోహన్ ,సభ్యులు శ్రీధర్ రెడ్డ్జి,మాజీ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రామి రెడ్డి(బాబు),బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సబ్యులు మహబూబ్ బాషా, ఓబులేశ్వర ట్రేడర్స్ ప్రొప్రయిటర్ బండ్రెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక సమస్య తలెత్తకూడదు : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్న హౌసింగ్, నాడు-నేడు, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు, హౌసింగ్, నాడు-నేడు పనులకు ఇసుక సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్నమయ్య జిల్లాలో దాదాపు 80 వేల పైచిలుకు ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, వీటికి ఇసుక సమస్య రాకుండా జాగ్రత్త పడాలన్నారు. తంబళ్లపల్లె, మదనపల్లె ప్రాంతాలలో ఎక్కువగా జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో కొత్త ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసేందుకు మైన్స్ అధికారులు, సంబంధిత లైన్ డిపార్ట్ మెంట్‌లతో కలిసి స్థలం గుర్తించాలన్నారు. మన జిల్లా నుంచి ఇసుక ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఇందుకు పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇసుక రీచ్‌ల నుంచి 50 కిలోమీటర్ల కు మించి ఎక్కువ దూరం ఇసుక తరలించేందుకు తప్పకుండా తమ అనుమతి తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్‌లను జిల్లా స్థాయి శాండ్ కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు చేపట్టి సమస్యలు ఉన్నట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. వాహనాల సామర్థ్యానికి మించి ఎక్కువ ఇసుక రవాణా చేయరాదని జెపివిఎల్ వారికి సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం బాలరాజుపల్లె, మందరం, గుంటువీరన్నపల్లె, గుండ్లూరు, మాధవ రాంపల్లి, కుమారునిపల్లె, కోమంతరాజుపురం, నారాయణ నెల్లూరు, శేషమాంబపురం, మట్లి, గొర్లముదివేడు, సొమ్మవరం, జిల్లెల మంద, వీరబల్లి ఈ 14 ఇసుక రీచ్‌ల్లో 482552 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక అవసరమైన వారు ఆన్‌లైన్‌లో కూపన్ తీసుకొని మంగంపేట, వెంకటరాజుపేట, రాయచోటి, టంగుటూరు, పీలేరు నందు ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ పాయింట్ ల దగ్గరికి వెళ్లి ఇసుక తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి డాక్టర్ రాజ్ కమల్, మైన్స్ డిడి వెంకటేశ్వర్ రెడ్డి, హౌసింగ్ పీడీ శివయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను స్వార్థ రాజకీయాలుకు వాడు కోవడం దురదృష్టకరమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఎ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ విషయంలో కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఏ ఒక్కరూ నమ్మవద్దని ఆయన కోరారు. తాము బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణానికి అలవాటు పడుతున్న రాయచోటి నియోజక వర్గంలో కుట్రలు, కుతంత్రాలుతో ఆటంకం కలిగిస్తూ, ఉనికి కోసం రాజకీయాలు చేస్తున్న ఎవరైనా మానుకోవాలని ఆయన హితవు పలికారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎవరు విగ్రహం పెట్టారో, ఎవరు తొలగించారో తనకు తెలియదన్నారు. అయినా సంఘటన చోటుచేసుకున్న వెంటనే డిఎస్‌పి, తహశీల్దార్లను ఫోన్‌లో సంప్రదించి విషయం తెలుసుకున్నానని చెప్పారు. అనుమతులు లేనందున తొలగించామని అధికారులు చెప్పారన్నారు. రాయచోటిలో ఏమి జరిగినా సమాధానం చెప్పేందుకు జిల్లా ఉన్నతాధికారులు ఉన్నారని, అసలు ఏమి జరిగిందన్న విషయం తెలుసుకోకుండానే, అడగకుండానే రాజకీయాలు చేయడం, ఒకరిని తగ్గించాలని చూడ్డం సరైందని కాదని పేర్కొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని కలెక్టర్ గిరీష పిఎస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం రాయచోటి మున్సిపాలిటీలోని ఎగువ అబ్బవరం వార్డు సచివాలయాన్ని కలెక్టర్ గిరిష పిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణులున్నారని చెప్పారు. ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబంధిత ఎఎన్ఎంలకు సూచించారు. బాలింతలు, గర్భిణుల్లో రక్తహీనతను దూరం చేయడానికి పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, వారి సమస్యలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడూ పరిష్కారం చూపాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, తహశీల్దార్ రవిశంకర్ రెడ్డి, ఎంపిడిఒ మల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు : డిఇఒ

ప్రజాశక్తి-పీలేరు

రెండవ విడత మనబడి నాడు-నేడు విధుల్లో వేగం, నిధుల వినియోగంలో నిబద్ధత చూపాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పీలేరు మండల వనరుల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనుల నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో అన్నమయ్య జిల్లా 8వ స్థానంలోనూ, నిధుల వినియోగంలో 4వ స్థానంలోను, సమయ పాలనలో ప్రథమ స్థానంలో ఉన్నట్లు చెప్పారు. రెండో విడత పనుల కోసం 1845 విద్యా సంస్థలను ఎంపిక చేశామన్నారు. వాటిలో 1736 పనులు చేపట్టామని పేర్కొన్నారు. వీటి కోసం రూ.52.41 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించామని తెలిపారు. పీలేరు మండలానికి కేటాయించిన మొదటి విడత రూ.3.37 కోట్ల నిధుల్లో విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు ఇప్పటి వరకు రూ.2.88 కోట్ల నిధులను నిర్మాణం పనుల కోసం ఖర్చు చేశారన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపే సిబ్బంది, ప్రధానోపాధ్యాయులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటిసారి పీలేరు ఎంఆర్‌సికి వచ్చిన డిఇఒను మండల విద్యా శాఖ అధికారి బాలాజీ నాయక్, సిఆర్‌పిలు జలకనూరి మురళీధర్ రాజు, అశోక్, మాధవి, కంప్యూటర్ ఆపరేటర్లు తాజున్, శిరీష శాలువాతో సత్కరించారు.



డిఇఒను సత్కరిస్తున్న ఎంఇఒ, సిబ్బంది



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ మురళి

అధికారులకు సెలవులు రద్దు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్


మాండూస్ తుపాను దృష్ట్యా అన్ని శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఒ ఎంఎస్ మురళి అన్నారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖ అధికారులతో శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావం వలన ఎదుర్కోవాల్సిన పరిస్థితుల గురించి అన్ని శాఖ అధికారులకు వివరించారు. సెలవు రోజులైనప్పటికీ అధికారులు అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ముంచుకొస్తున్న తుపాన్‌ను ఎదుర్కోవాలని ఇతరులకు పిలుపునిచ్చారు. సెలవులు ఎవరూ తీసుకోరాదని కోరారు. సమావేశంలో ఎఒ శేషయ్య, తహశీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, పోలీసు, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, హెల్త్, ఎడ్యుకేషన్, ఫైర్ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

తుపాను వల్ల ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున పట్టణ నడిబొడ్డున వెలసిన బాహుదా, కురవంవ, బుగ్గరాళ్ళ వంక ప్రాంత ఒడ్డున నివాసితులు ఇళ్ళు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని కమిషనర్ ప్రమీల పేర్కొన్నారు. శివారు ప్రాంతాలలోని చెరువులు, వంకలు, వాగులు, చెక్‌డ్యామ్ ప్రాంతాల వైపు వెళ్ళవద్దని హెచ్చరించారు.

'నగర వనాల ఏర్పాటుకు చర్యలు'

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో నగర వనాల ఏర్పాటుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రతిపాదిత నగర వనాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రానున్న నగర వనం ప్రాజెక్టులపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు స్మార్ట్, పరిశుభ్రమైన, హరిత, ఆరోగ్యకరమైన నగరాలను అందించడమే నగర వనాల లక్ష్యం అని ఆయన అన్నారు. మొక్కలు, జీవవైవిధ్యంపై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణ, నగరాలను శీతోష్ణస్థితికి తట్టుకునేలా చేయడం వంటి అనేక లక్ష్యాలను నగర వనాలు కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. పర్యావరణ విద్యా కేంద్రం, బర్డ్ పార్క్, సీతాకోకచిలుక పార్క్, పగోడాలు, యోగా కేంద్రాలు, కాటేజీలు మొదలైన మౌలిక సదుపాయాలు , ఇతర సౌకర్యాలు నగర వనాలలో ఉంటాయన్నారు. జిల్లాలో పలు నగర వనాలను ఏర్పాటు చేయబోతున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాకు 3 నుంచి 4 కొత్త నగర వనాలకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఈ మేరకు రాయచోటి, రాజంపేట, మదనపల్లె డివిజన్లలో చేపట్టనున్న నగర వనం ప్రాజెక్టులకు సంబంధించి సవివరమైన ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, డివిజనల్ ఫారెస్ట్ అధికారి తూమాటి నాగమునేశ్వరి, రాయచోటి మున్సిపల్ కమిషనర్ రాంబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి జవహర్ బాబు

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- కలకడ

గర్భవతులకు ప్రధానమంత్రి మాతృసురక్ష పథకం వరం లాంటిదని, గర్భిణి మహిళలు ప్రతినెలల క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి జవహర్‌బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎర్రకోటపల్లి పంచాయతీ పాపిరెడ్డి గారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భవతులు ప్రతి నెల అన్ని రకాల రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యపరీక్షల ద్వారా మాతృమరణాలు, శిశుమరణాలు తగ్గించ వచ్చుని చెప్పారు. ఆరవనెల వరకు తప్పకుండా ప్రతినెల హాజరుకావాలని, 7, 8, 9వ నెలలలో ప్రతివారము ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యపరీక్షలు చేసుకోవాలని అన్నారు. హిమోగ్లోబిన్ 10 గ్రాముల కంటే తక్కువ ఉన్న గర్భిణిలందరూ 6వ నెల నుండే ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు తప్పక వేయించుకోవాలని అన్నారు. ఆకుపచ్చని ఆకు కూరలు, పండ్లు విరివిగా తీసుకోవాలని ఆదేశించారు. వైద్యపరీక్షలకు 35 మంది గర్భవతులు హాజరుకాగా, 16 మంది హైరిస్క్ గర్భవతులను ఉన్నత స్థాయి ఉన్నతస్థాయి ఆస్పత్రులు పంపించారు. కార్యక్రమంలో ఎంపి హెచ్ఇఒ జి.జయరామయ్య, పిహెచ్ఎన్ కె.సుబ్బరత్నమ్మ, సూపర్వైజర్లు ముజీబ్ భాష, రెడ్డమ్మ ల్యాబ్ టెక్నీషియన్ జమీల్‌భాష, గణాంకఅధికారి షేక్ ఇస్మాయిల్, ఫార్మసిస్టు షరీఫ్ భాష ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరుసును జయప్రదం చేయండి

ప్రజాశక్తి -నందలూరు

కులమతాలకు అతీతంగా ప్రతి ఏటా జరిగే హజరత్ ఖాదరవల్లి 131వ ఉరుసు మహోత్సవాన్ని జయప్రదం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షులు కమల్‌భాష, వైస్ చైర్మన్ సమీఉల్లా ఖాన్, సెక్రటరీ ఖాదర్‌వల్లి, ట్రెజరర్ సయ్యద్ అమీర్ కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హజరత్‌ఖాదర్‌వలీ 131వ ఉరుసు మహోత్సవాలలో భాగంగా డిసెంబర్ 31వ తేదీ గంధము, 2023 జనవరి1న ఉరుసు వైభవంగా జరుగుతుందని అన్నారు. మత సామ రస్యానికి ప్రతీకగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉరుసు కరపత్రాలను పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సభ్యులు సుధాకర్, కలిముల్లాఖాన్, తుమ్మలశ్రీధర్‌గౌడ్, వెంకటేష్, మని పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

ప్రజాశక్తి - బి.కొత్తకోట



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

అర్హులైన ప్రతికుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మె ల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బూర్లపల్లి పంచాయతీ, స్వర్ణవారిపల్లెలో నిర్వహిం చిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు అందు తున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాల పథకాలతో పేద ప్రజలకు లబ్ది చేకూరుస్తున్నారని అన్నారు. గ్రామ, వార్డు సచివా లయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా లబ్దిదారులకు చేరవేస్తున్నారని కొనియాడారు. అర్హత ఉండి లబ్దిపొందని వారు సచివాలయంలో సంప్రదిస్తే సత్వరమే న్యాయం చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి మొహమ్మద్‌ఖాన్, జెడ్‌పిటిసి ఉంగరాలశివన్న, ఎంపిడిఒ గిరిధర్‌రెడ్డి, బూర్లపల్లెసర్పంచ్ సుబ్బిరెడ్డి, ఎంపిటిసి నాగార్జునరెడ్డి, తాడిగోళ్లపల్లె మంజునాథ్‌రెడ్డి, మాజీసర్పంచు గౌతమ్, సింగిల్‌విండో ఛైర్మన్ జయచంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, పోతుపేటసర్పంచ్ లోకేష్‌రెడ్డి, ముదమూరు సర్పంచు నాగరత్న, భాస్కర్‌నాయుడు, కందుకూరు సర్పంచ్ రహంతుల్లా, ఆయుబ్‌భాష, సి.ఆర్.చిన్నికృష్ణ, వైసిపినాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సిఐటియు మహా సభలకు తరలిరండి

ప్రజాశక్తి-రామాపురం

ఈ నెల 22, 23 తేదీలలో రాయచోటిలో జరిగే జిల్లా సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు కార్యదర్శి ఎ.రామాం జులు పిలుపునిచ్చారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న 44 చట్టాలను 4 చట్టాలుగా మార్చి కార్మికులను దోపిడీ చేస్తుంద న్నారు. మహా సభల్లో అన్ని రకాల కార్మిక వర్గ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యా చరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సమక్షంలో మండల నూతన కార్యవర్గం ఎన్నుకు న్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులుగా పామిధా, ప్రధానకార్యదర్శిగా చిట్టెమ్మ, ఉపాధ్యక్షులుగా సుహాసిని, వెకటస్వామి, సహాయ కార్యదర్శులుగా శీను, రమణ కోశాధికారి వర లక్ష్మిలను సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



సంపద తయారీ కేంద్రాలను పరిశీలిస్తున్న డిపిఒ ధనలక్ష్మి

చెత్త నుండి సంపదను తయారు చేయండి

నిమ్మనపల్లి : గ్రామాల నుండి చెత్తను సేకరించి సంపదను తయారు చేయాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖాధికారి ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని నిమ్మనపల్లి, ముష్టూరు, రెడ్డివారిపల్లి గ్రామాలలోని సంపద తయారీ కేంద్రాలను ఎంపిడిఒ లీలామాధవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామంలోని పల్లెల నుండి పారిశుధ్య కార్మికులు చెత్తను సేకరించి, సంపద తయారీ కేంద్రాలకు తరలించాలాన్నారు. తడి చెత్తను, పొడిచెత్తను వేరుచేసి వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని సూచించారు. తయారుచేసిన ఎరువును రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆదాయం పెరుగుతుందని అన్నారు. సంపద తయారీ కేంద్రాల వద్ద మొక్కలను పెంచి పచ్చదనాన్ని కాపాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ హరినాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గిరిధర్ నాయక్, లోకేశ్వరి, మారప్ప, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

రాయచోటి : మాండూస్ తుపాను కారణంగా రాగల మూడు రోజులుమ తీవ్రమైన గాలులు, వర్షాలు కురువనుండడంతో విద్యుత్ అంతరాయాలు ఉండవచ్చని ప్రజలు గమనించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన గాలులు, వర్షాలు పడే సమయంలో విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గరగా ఉండరాదని చెప్పారు. తుపాను కారణంగా ప్రజలు నివాసముంటున్న ప్రదేశాలలో విద్యుత్ తీగలు తెగిపోయిన, స్తంభాలు విరిగి పడిన వాటిని ముట్టుకోకుండా విద్యుత్ శాఖవారికి తెలియజేయాలన్నారు. పొలాల దగ్గర నెల మీద వేలాడుతున్న విద్యుత్ తీగలు, పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా సంఘటనలు జరిగితే 7013671966కు తెలపాలన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి : డిపిఒ



సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ ధనలక్ష్మి

నిమ్మనపల్లి: మండల, గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖాఅధికారి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు, డిఎల్‌డిఒ లక్ష్మీపతి, ఎంపిడిఒ లీలామాధవి, సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైసిపి ఇంచార్జి ఆర్.ఐ.రమణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి 2023-24 లో చేపట్టబోయే అభివృదికి ప్రణాళికలను సిద్ధం చేయటానికి ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన చేయుటకు, గ్రామఅభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయటానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలఅధికారులు సమ న్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. సచివాలయఉద్యోగులు సమయపాలన తప్పక పాటించాలని చెప్పారు. మండలంలోని ప్రతి గ్రామసచివాలయం వద్ద మొదటి గ్రామ సభలను నిర్వహించి ఆర్థికాభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుధ్యం మెరుగు పరచడానికి, శుద్ధమైన త్రాగునీరును అందించటానికి గ్రామస్థాయిలో సర్పంచులు కృషి చేయాలని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. సకాలంలో పన్నులు వసూలు చేయడం ద్వారా గ్రామ ఆర్థిక అభివృద్ధి పెరుగుతుందని అన్నారు. పగటిపూట విద్యుత్‌దీపాలు వెలుగుతూ ఉండటంపై సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి జయప్రకాష్‌రెడ్డి, మండల కో-ఆప్షన్‌సభ్యులు మహమ్మద్‌రఫీ, సర్పంచులు సుబ్రమ ణ్యం, చంద్రాయుడు, ఉషారాణి, వరలక్ష్మి, రెడ్డప్ప, ఎంపిటిసిలు వెంకటరమణ, రెడ్డి వెంకటేష్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్య పరిష్కారానికే సర్వే

ప్రజాశక్తి- తంబళ్లపల్లి



మహిళా రైతుకు హక్కుపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

గ్రామాలలో భూసమస్యలను పరిష్కరించి శాశ్వత భూ హక్కు కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో మొదట విడత భూ సర్వే పూర్తయిన సందర్భంగా రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ద్వారా రైతులకు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో సాహసోపేతంగా భూ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేప ట్టారని అన్నారు. ఇందుకు రైతులు, అధికారులకు సహకరించి తమ భూములకు పూర్తి వివరాలు తెలిపి భూపత్రాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లె ఆర్‌డిఒ మురళి, తంబళ్ల పల్లె, పెద్దమండ్యం, కురవలకోట, ములకలచెరువు తహశీల్దార్‌లు కళావతి, నిర్మలమ్మ, భీమేశ్వరరావు, శ్రీనివాసులు, ఎంపిడిఇఒ ఆనంద్‌కుమార్, ఎంపిపి అనసూయమ్మ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ భార్గవ్ రెడ్డి, మల్లయ్య కొండ ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కొరముట్ల



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల

ప్రజాశక్తి -రైల్వేకోడూరు

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని ఎన్‌వి ఎస్ గిరిజనకాలనీలో పర్యటించారు. సర్పంచ్ నాయని హరికృష్ణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జెడ్‌పిటిసి రత్నమ్మ, ఉప సర్పంచు తోట శివసాయి, ఎంపిడిఒ నాగార్జున, మండల కన్వీనర్ సుధాకర్ రాజు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి -లక్కిరెడ్డిపల్లి



డిఇఒ చే మొమెంటో అందుకుంటున్న అక్షయ

జిల్లాలోని డైట్ కళాశాలలో 2022-23 ఉమ్మడి జిల్లా స్థాయిలో కళా ఉత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వ హించారు. ఉమ్మడి జిల్లాల స్థాయిలో ఎపి మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థిని అక్షయజానపద నృత్య ప్రదర్శనకు ఎంపికై ద్వితీయ బహుమతి సాధించింది. ఇంటర్మీడియట్ విద్యార్థిని మహాలక్ష్మి జానపద గేయాలలో ద్వితీయ బహుమతి డిఇఒ రాఘవరెడ్డి, డైట్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెమొంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థిని అక్షయ, మహాలక్ష్మిని ప్రిన్సిపల్ రేఖ, వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, అధ్యాపకులు శివశంకర్‌రెడ్డి, నిత్య పూజయ్య, శ్రీకళ, ఉపాధ్యాయుడు మురళినాయక్ అభినందించారు.

ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి- తంబళ్లపల్లి

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ మండల కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అనసూయమ్మ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపిడిఒ ఆనంద్ కుమార్, తహశీల్దార్ కళావతి, ఎస్ఐ శోభారాణి, ఎంఇఒ త్యాగరాజు, మండల అధికారులు, ఎస్‌సి, ఎస్‌టి రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి పూజిత

నందలూరు : మహాత్మాజ్యోతిరావు పూలే సంక్షేమ గురుకులకళాశాల విద్యార్థిని బి.పూజిత నేషనల్ లెవెల్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది. 11వ తేదీన బీహార్‌లో జరగబోయే హ్యాండ్ బాల్ పోటీలకు హాజరుకానుంది. పూజిత జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో ప్రిన్సిపల్ మౌనిక , నేషనల్ లెవెల్ హ్యాండ్ బాల్ కోచ్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సునీత పాఠశాల సిబ్బంది, విద్యార్థులుహర్షం మండల ప్రజలు వ్యక్తం చేశారు.



గర్భిణీ స్త్రీలకు సూచనలు ఇస్తున్న డాక్టర్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు సురక్షితం

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులే సురక్షితమని గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యసేవలు పొందాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. శుక్రవారం తలుపుల పిహెచ్‌సిలో నిర్వహించిన ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గర్భిణి స్త్రీలకు మేలైన ఆరోగ్యం, శిశువుకు బలమైన శరీరం, మానసిక ఎదుగుదలకు దోహద పడుతుందని అన్నారు. కావున ప్రతి నెలా పిఎంఎస్‌ఎంఎ కార్యక్రమంలో నిర్వహించే ఆరోగ్య పరీక్షలు సద్వినియోగం చేసుకుని, వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ నివారణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. లేదంటే తల్లికుండే ప్రతి ఆరోగ్య సమస్యా శిశువుకు సోకే అవకాశం ఉందని హెచ్చరించారు. గర్భవతులు ఖనిజలవణాలు, విటమిన్లు ప్రోటీన్లు, పిండి పదార్థాలు సమృద్ధిగా లభించే ఆహారం తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు భుజించాలని సూచించారు. సీజనల్ వారిగా లభించే తాజా ఆకుకూరలు, కాయగూరలు,పండ్లు పాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు కొద్ది మోతాదులో ఎక్కువసార్లు తీసుకోవాలని, ఎనిమిది గంటల నిద్ర, నీళ్లు బాగా త్రాగడం, పగటిపూట ఒక గంట విశ్రాంతి, ఉదయం తేలికపాటి వ్యాయామం, తరచూ డాక్టర్ తో ఆరోగ్య పరీక్షలను అనుసరించాలన్నారు. కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పి. హెచ్.యన్ వెంకటసుబ్బమ్మ, పర్యవేక్షకులు కుసుమ, కృష్ణయ్య, ఎ.యన్.యం నాగవేణి, ఆశ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

యువత చిత్తశుద్ధితో పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి



సమావేశంలో మాట్లాడతున్న కలెక్టర్ గిరీష

యువత చిత్తశుద్ధితో పని చేస్తే ఎంతటి కష్టతరమైనా విజయం సాధించవచ్చని కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ , సీడాప్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దాదాపు 28 ప్రయివేట్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో రెండువేల ఉద్యోగాలు భర్తీ చేయడానికి స్కిల్ డెవలప్మెంట్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందులో 900 మంది మాత్రమే జాబ్ మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలోనూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, అక్కడ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి, తపన, లక్ష్యం ఉండాలని ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. పనిచేసే కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కొంత కాలం కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్య ప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. యువత సంక్షేమం కోసం ప్రభుత్వం జాబ్‌మేళా కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం నింపుతోందని, మేళాల్లో లభించే ఉద్యోగ అవకాశాలను అందిపు చ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలశాఖ అధికారి నాగరాజు, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి బి.హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, వివిధ కంపెనీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

నూతన జిల్లాలో నిర్మించే నగరవనం నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ గిరీష పిఎస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని చెర్లోపల్లెలో సుమారు 76 ఎకరాలలో నగరవనం నిర్మించనున్నామని చెప్పారు. నగరవణానికి ముందు వైపున కంచాలమ్మగండి, ఈగండిలో సమృద్ధిగా నీరు ఉండడంతో మరింత పచ్చదనాన్ని సంతరించు కుందన్నారు. నగరవనంలో బోటింగ్, ప్లే గ్రౌండ్, పార్కు, వంటి వివిధ వసతులతో నగరవనం రూపుదిద్దుకోబోతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, తహశీల్దార్ రవిశంకర్ రెడ్డి, ఎంపీడీవో మల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రామపురం గ్రామంలో పర్యటిస్తున్న రమేష్ కుమార్ రెడ్డి

సుపరిపాలన కోసం టిడిపి పోరాటం

ప్రజాశక్తి -లక్కిరెడ్డిపల్లి

వైసిపి అరాచక పాలన పోయి సుపరిపాలన రావాలని ప్రజలు కోరుకుం టున్నారని రాయచోటి టిడిపి ఇంచార్జి ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిధిలోని పందిళ్ళపల్లి, తప్పేపల్లి, డి.రామాపురం గ్రామాలలో నిర్వహించిన ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బిసిలపై కపట ప్రేమ చూపిస్తూ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. బిసి కార్పోరేషన్లను ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు. వైసిపి అక్రమ పాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే 2024ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేశవులు, శ్రీరాములు పాల్గొన్నారు.

పోషకాహారం తప్పనిసరి

ప్రజాశక్తి-నందలూరు

గర్భిణులు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ సృజన కోరారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 53 మంది గర్భిణులకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భిణి మహిళల్లో చాలా మంది రక్త హీనత కారణంగా పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం, తల్లి ప్రసవ సమయంలో రక్తస్రావంతో ఇబ్బంది పడుతారని అన్నారు. ఇనుము అధికంగా ఉన్న ఆహార పదార్థాలు, ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, సూపర్వైజర్ హిమ శంకరి, ఎంల్ హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పుల్లంపేట: రాబోవు రెండు రోజులపాటు మాండూస్ తుఫాను ప్రభావం ఉండడంతో పుల్లంపేట మండల ప్రజలు జాగ్రత్త వహించాలని తహశీల్దార్ నరసింహ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం శని,ఆదివారాలలోజిల్లాలో తీవ్ర గాలులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించిందని తెలిపారు. ప్రజలు ఈ రెండు రోజులు జాగ్రత్తతో ఉండాలని, ప్రమాద సూచనలు కనబడితే వెంటనే పుల్లంపేట తహశీల్దార్ 7674950727, ఎస్ఐ 9121100574, ఎంపిడిఒ 9346257714 వాట్సప్ నంబర్లకు మెసేజ్‌గాని, నార్మల్‌మెసేజ్ గాని, ఫోన్ ద్వారా గాని సమాచారం తెలపాలని కోరారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందును పాతమిద్దెలలో నివసించేవారు సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని, చెట్ల కింద ఉండకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

క్రైం కార్నర్



విలేకరుల సమావేశంలో ముద్దాయిలు, వాహనాలను చూపుతున్న డిఎస్‌పి శ్రీధర్

చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులు అరెస్టు

మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం : ఎస్ఐ బిందుమాధవి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

గుట్టుచప్పుడు కాకుండా దొంగతనాలు చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ బిందుమాధవి తెలిపారు. రాయచోటి డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, ముద్దాయిల వివరాలు వెల్లడించారు. డిఎస్పి శ్రీధర్ కథనం మేరకు.. ములకలచెరువు మండలం చౌడసముద్రం గ్రామం కొత్తపల్లికి చెందిన కృష్ణ కుమారుడు సల్లా శ్రీరాములు (30), తిరుపతి టౌన్ పద్మావతిపురంకు చెందిన శ్రీనివాసులు కుమారుడు దేవరకొండ జాను (20)లు మదనపల్లి చంద్రాకాలనీలో నివాసం ఉంటూ కూలిపనులు చేసుకుంటూ గత ఆరు నెలల క్రితం మద్యం సేవించే దగ్గర స్నేహితులుగా మారారు. రోజు కూలి వలన వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో వ్యసనాలకు బానిసై కూలి డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయడం మొదలుపెట్టారని తెలిపారు. దీంతో శుక్రవారం అనుమానాస్పదంగా వాల్మీకిపురం రైల్వేస్టేషన్ సమీపంలోని ఇరానికాలనీ వద్ద తిరుగుతుండడంతో పోలీసు సిబ్బందితో కలసి దాడులు నిర్వహించి, చాకచక్యంగా ఇరువురిని పట్టుకొని, అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు ఇరువురు ద్విచక్రవాహనాలు దొంగలించడం, గుడిలో ఆభరణాలను దొంగలించడం చేస్తుంటారని తెలిపారు. ఇప్పటి వరకు వీరు వాల్మీకిపురం మండలం జమ్మిళ్లపల్లి వద్ద స్లెండర్ బండి, చింతలవారిపల్లి దగ్గర టివిఎస్ ఎక్స్‌ఎల్ హెవీ డ్యూటీ, పెట్రోల్ బంక్ వద్ద ఉన్న గంగాపురం యల్లమ్మ గుడిలో ఆభరణాలు, ఆర్టీసీ బస్టాండ్ వద్ద టివిఎస్ ఎక్స్‌ఎల్ 100 బండి, పీలేరు మండలం నాలేవండ్లపల్లి వద్ద ఉన్న గుడిలో దొంగతనం చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు. ఈ కేసుల్లో దొంగలించబడిన మూడు మోటర్ సైకిళ్ల విలువ రూ.85,000 వేలు, రెండు బంగారు బొట్టు బిళ్లలు రూ.6000వేలు, వెండి వస్తువులు రూ.300, మొత్తం రూ.91,300 వేలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో రాత్రి గస్తీ ముమ్మరం చేయాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కేసును త్వరతిగతిన చేధించిన సిఐ బి.ఎన్ సురేష్, ఎస్ఐ బిందుమాధవి, సిబ్బందిన్ని ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎస్‌పి శ్రీధర్‌లు అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది పిజె ఖాన్, సతీష్ కుమార్, రామాంజులు, అలి, చంద్రశేఖర్, రమణ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరు మృతి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో జరిగింది. కుటుంబీకుల కథనం మేరకు వివరాలు మండలంలోని ఆర్‌యన్ తాండ పంచాయితీ ఎద్దుల వేమన్నగారిపల్లెకు చెందిన కె.చిన్న మల్లయ్య(60) భార్య రత్నమ్మతో కలిసి తంబళ్లపల్లెలోని బ్యాంకుకు వచ్చారు. పాన్ కార్డు మరచి పోవడంతో తిరిగి ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళ్తుండగా ఉప్పులూర వాండ్లపల్లెకు చెందిన రమణా నాయక్ (50) తన టీవీఎస్ ద్విచక్రవాహనంలో తంబళ్లపల్లెకు వస్తుండగా బోరెడ్డివారి కోట సమీపంలోని కుంటకట్టపై రెండు వాహనాలు ఢీ కొన్నాయి. చిన్న మల్లయ్యకు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రమణా నాయక్ ఎడమ చేయి విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి 108కి సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రున్ని తంబళ్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు చేసి మెరుగైన వైద్యం కోసం అదే 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

నాటు సారా స్వాధీనం

ములకలచెరువు: అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న నింధితుడిని అరెస్టు చేసి నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఇబి సిఐ మల్లిక శుక్రవారం తెలిపారు. సర్కిల్ పరిధిలోని పెద్దమండ్యం మండలం మందలవారిపల్లెకు చెందిన యం.రామదాసు(53) నాటుసారా విక్రయిస్తుండగా దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడులో 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని నింధితుడిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు.



నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

కడప అర్బన్ : ఒంటిమిట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో నలుగురు అంతర్ జిల్లా ఎర్రచందనం స్మగ్లర్లను పోలీసులు పట్టుకున్నారని ఎస్పి అన్బురాజన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మగ్లర్లు పెంచలయ్య, జాను, లక్ష్మీకర్, రెడ్డయ్యను రామచంద్రాపురం స్కూల్ వద్ద పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. వీరి వద్ద నుంచి 19 ఎర్రచందనం దుంగలు, మూడు సెల్ ఫోన్లు రెండు మోటార్ బైకులు, నాలుగు కొడవళ్ళు రంపం ఫైళ్లు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. తప్పించుకు పోయిన స్మగ్లర్ల కోసం పోలీసులు గాలిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. పలుమార్లు ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో పట్టుబడిన వీరిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని తెలిపారు. స్మగ్లర్లను పట్టుకోవడంలో కృషిచేసిన టాస్క్ ఫోర్స్ సిఐ నాగభూషణ్, ఆర్ఎస్ఐ పోతురాజు, ఒంటిమిట్ట సిఐ పురుషోత్తం రాజు, ఎస్ఐ మధుసూదనరావు, పోలీసులను ఎస్పి అభినందించారు.

'మండూస్' అలజడి

- కడప, అన్నమయ్య జిల్లాల్లో తుపాన్
- ఆందోళనలో ఉభయ జిల్లా రైతాంగం
- జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం
- జిల్లాల్లో ఎనిమిది కంట్రోల్ రూముల ఏర్పాటు



బ్రహ్మంగారిమఠంలో వరి పంట తడవకుండా పట్టలు కప్పిన రైతులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో మాండూస్ తుపాన్ ప్రభావం క్రమేణా పెరుగుతోంది. శుక్రవారం ఉదయానికి చిత్తూరు జిల్లాకు చేరుకుంది. సాయంత్రానికి అన్నమయ్య, కడప జిల్లాలకు విస్తరించింది. ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన తుపాన్ గంటగంటకూ విస్తరిస్తోంది. మరో రెండ్రోజుల పాటు తుపాన్ ప్రభావం కొనసాగే అవకాశం ఉందనే హెచ్చరికల నేపథ్యంలో రైతాంగం ఆందోళనకు గురవుతోంది. ఈనేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. కడప, అన్నమయ్య జిల్లా యంత్రాంగాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఒక్కో జిల్లాల్లో నాలుగు కంట్రోల్ రూముల చొప్పున ఏర్పాటు చేసింది. కడప జిల్లాలో కడప, బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల, అన్నమయ్య జిల్లాలో రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసింది. జిల్లా వ్యాప్తంగా పలువురు తహశీల్దార్లు, జిల్లా నీటి పారుదల శాఖ ఇంజిరింగ్ యంత్రాంగం చెరువులు, ఆనకట్టలు, నదులు, రిజర్వాయర్ల స్థితిగతులను పర్యవేక్షిస్తోంది. కడప జిల్లాలో కెసికెనాల్, బ్రహ్మసాగర్, మైలవరం, ఎస్ఆర్-1, ఎస్ఆర్-2 రిజర్వాయర్లు సహా వ్యవసాయ మోటార్‌బోర్ల కింద పెద్దఎత్తున వరి పంటను సాగు చేసింది. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో సుమారు 65 వేల ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 27,935 ఎకరాల్లో వరి పంటను సాగు చేసిన సంగతి తెలిసిందే. కడప జిల్లాలోని 65 వేల ఎకరాల్లో 25 వేల ఎకరాల్లో వరి పంట నూర్పిడి దశకు చేరుకున్నట్లు ఓ అంచనా. 40 వేల ఎకరాల్లో పంట నూర్పిడి దశలోని పొట్టదశలో ఉన్నట్లు తెలుస్తోంది. మాండస్ తుఫాన్ ప్రభావం కారణంగా వరి పంట పొట్టల్లోకి నీరు చేరితే దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపించే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అన్నమయ్య జిల్లాలోని 27,935 ఎకరాల్లో సుమారు 23 వేల ఎకరాల్లో పంట నూర్పిడి చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన నాలుగు వేల ఎకరాల్లోని వరి పంట పొట్టదశలో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఎక్కువ వర్షపాతం నమోదైతే పత్తి, బుడ్డశనగ, శనగ పంటలపై ప్రభావం చూపించే అవకాశం ఉందనే వ్యవసాయ శాఖ నిపుణులు పేర్కొనడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. కడప, అన్నమయ్య జిల్లాల వ్యాప్తంగా వరి పంట నూర్పిడి పనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో మాండస్ తుపాన్ దూసుకురావడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.

తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

కడప : తుపాను కారణంగా భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయ్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌తో పాటు నాలుగు రెవెన్యూ డివిజన్లో పరిధిలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుపాను బలపడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచన చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం తో పాటు కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్‌డిఒ కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

'ఉక్కు'ను సాధించే వరకూ ఐక్య పోరాటాలు

సిపిఐ పాదయాత్రలో పలువురు వక్తలు



జెండా ఊపి పాదయాత్ర ప్రారంభిస్తున్న నారాయణ

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను సాధించుకునే వరకూ ఐక్య పోరాటాలు కొనసాగిస్తామని పలురువు అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ఐక్య ఉద్యమాలు భవిష్యత్తుకు దిక్సూచిగా మారతాయని పేర్కొన్నారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామ పంచాయతీలోని కన్యతీర్థం వద్ద వైసిపి ప్రభుతం వేసిన శిలాఫలకం వద్ద నుంచి కడప కలెక్టరేట్ వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేపట్టిన పాదయాత్రను సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవన్నారు. రాయలసీమ వెనుకబడిపోతుందని చెబుతున్న ఈ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను కట్టుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి వేసిన శిలాఫలకం వద్ద గడ్డి మొలుస్తుంది కానీ పరిశ్రమ ప్రారంభం కావడం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తూ ఉక్కు పరిశ్రమలు నిర్మించడం లేదని తెలిపారు. ప్రధానమంత్రితో కానీ ఆదానితో కానీ మాట్లాడి తక్షణమే ఉక్కు పరిశ్రమ నిర్మించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రశాంతంగా పాదయాత్ర చేస్తుంటే ప్రభుత్వం ఆటంకం కలిగిస్తుందన్నారు. టిడిపి అధికారంలో ఉండి, ప్రతిపక్షంలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తే ప్రజాస్వామ్యం కావాలి కానీ ఆయన పాలనలో ఇతరులు పాదయాత్ర చేస్తే ప్రజాస్వామ్యం అవసరం లేదా అని ప్రశ్నించారు. హైకోర్టు అనుమతితో పాదయాత్ర చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రోజుల పాదయాత్రను పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఉక్కు పరిశ్రమపైన చిత్తశుద్ధి కలిగించేలా చేస్తామన్నారు. ౨డిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. రూ.13 కోట్లపైగా ఇరిగేషన్ పనులకు కడప ఉక్కు పరిశ్రమకు పునాదిరాయిలను వేసి సమాధి రాయిలుగా చేస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసిపికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. పాదయాత్ర 5వ రోజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు మైదుకూరు నుంచి పాల్గొంటారన్నారు అన్ని పార్టీల వారు కలిసి ఉక్కు పరిశ్రమ కోసం పోరాటాలు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమకు కాంపౌండ్ గోడ కొంత, కరెంటు సబ్‌స్టేషన్ నిర్మాణం, సున్నపురాళ్లపల్లె ప్రజలకు భూమి పరిహారం తప్ప పరిశ్రమ కోసము ఏ విధమైన పని చేయలేదన్నారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.నారాయణ, టిడిపి, బిఎస్‌పి, జనసేన, కాంగ్రెస్, సిపిఐ సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలియజేశారు.

26 జిల్లాల్లో ఉద్యమిస్తాం

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్ర తర్వాత రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కూడా కడప ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో పోరాటం సాగించి ఉక్కును సాధిస్తామని పాత బస్టాండ్ వద్ద సాయంత్రం నిర్వహించిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సభకు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే రాయలసీమ మొత్తం బాగుపడుతుందన్నారు. మూడున్నరేళ్ల కాలంలో రాయలసీమ కోసం ఏం చేశావని జగన్‌ను ప్రశ్నించారు. ఐదు కోట్ల మంది ప్రజలకు ముఖ్యమంత్రిగా ఉండి ప్రధానమంత్రి వద్ద అడుక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఇసుక అమ్ముకోవడం తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, టిడిపి కడప జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ప్రసంగించారు.



వర్షంలోనూ మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశ్రాంత విఆర్ఒపై చర్యలు తీసుకోవాలి

-తహశీల్దార్ కార్యాలయం ఎదుట చెన్నవరం గ్రామస్తుల నిరసన

ప్రజాశక్తి-కాశినాయన



నిరసన తెలియజేస్తున్న చెన్నవరం గ్రామస్తులు

భూ కబ్జాదారులకు సహకరిస్తున్న విశ్రాంత విఆర్ఒ నాగిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెన్నవరం గ్రామానికి చెందిన ప్రజలు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నవరంలోని 1878, 1879 సర్వే నంబర్లలోని భూమిని కొందరు బినామీ పేర్లతో పట్టాలు పుట్టించుకుని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వాపోయారు. పశువులు మేపేందుకు కూడా అవకాశం ఇవ్వాడ లేదని, ఈవిషయాన్ని తహశీల్దార్ రామచంద్రుడికి తెలియజేసినా ఫలితం లేకూండా పోయిందని పేర్కొన్నారు. 15 రోజుల కిందట బద్వేల్ ఆర్‌డిఒకు అర్జీ రూపంలో విన్నవించామని పేర్కొన్నారు. అయినా తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత విఆర్ఒ విధులు నిర్వహించే సమయంలో సావిశెట్టి పల్లెలో సుమారు 70 ఎకరాల భూమిని బినామీ పేర్లతో పట్టాలు చేయించుకున్నారని ఆరోపించారు. ఓవైపు తాము అర్జీలిస్తుంటే మరో వైపు దౌర్జన్యంగా భూమిని చదును చేయిస్తున్నారని, తహశీల్దార్ ఏమాత్రమూ పట్టించుకోవడం లేదని వాపోయారు. న్యాయం కోసం వస్తే పోలీసులను పిలిపించి బెదిరించడం తహశీల్దార్‌కు ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులైనా స్పందించి విశ్రాంత విఆర్‌పై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ గ్రామంలో బడి కానీ, గుడి కానీ లేదని, కనీసం నీళ్ల ట్యాంకు నిర్మించుకునేందుకు స్థలం కూడా లేదని చెప్పారు. కార్యక్రమంలో దస్తగిరి, బీబీ, రామలక్షుమ్మ, సుబ్బయ్యచారితోపాటు 60 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పిసిసి నూతన అధ్యక్షుడికి అభినందనలు

కడప : విజయవాడలోని వేదిక కళ్యాణమండపంలో నూతనంగా పిసిసి అ ధ్యక్షులు బాధ్యతలు స్వీకరించిన గిడుగు రుద్రరాజుకు కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు అభినందన తెలియజేశారు. గిడుగు రుద్రరాజు నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి మంచి భవిష్యత్తు ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. పిసిసి ప్రెసిడెంట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు అదే విధంగా సేవలు అందిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

కలసపాడు : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శేఖర్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి తగదని చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీకి వేతనాలు జమ చేయకపోవడంతో మనోవేదనకు గురవుతున్నారని వాపోయారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎపిటిఎఫ్ మండల నాయకులు బి.ఎన్.వి ప్రసాద్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

పోరుమామిళ్ల : పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం కల్పించాలని ఎంఇఒ రఘురాములు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని రామేశ్వరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న గుడ్లు, చెక్కిలు, ఆకుకూర పప్పును పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

కాశినాయన : గ్రామాల్లోని ప్రతి గర్భిణీ తప్పని సరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల తెలిపారు ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని నర్సాపురం ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి 11 సచివాలయం నుండి 55 మంది గర్భిణులు హాజరయ్యారు. ప్రతి ఒక్కరికీ బిపి, షుగర్, పరీక్షలు చేశారు. ఇందులో 12 మంది హై రిస్కు గర్భిణులను నిరంతరం వైద్యాధికారల పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. సాధారణమైన కాన్పులు ఆరోగ్య కేంద్రాల్లోనే చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులురెడ్డి, పబ్లిక్ హెల్త్ నర్స్ శారద, ఆరోగ్య పరిరక్షకులు నాగమణి ఆరోగ్య సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు **అట్లూరులో..** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారి డాక్టర్ హమీదా ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. గర్భిణులు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకుని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, లక్ష్మీదేవి, ఆశాన్, గర్భిణులు పాల్గొన్నారు.

నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలి

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిబద్ధతతో పనిచేస్తూ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కారుణ్య నియామకం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన 11 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇంట్లో పెద్దదిక్కుగా వ్యవహరిస్తూ ఇటు ఉద్యోగ ధర్మాన్ని, అటు ఇంటి బాధ్యతలను మరువకుండా నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రెండేళ్ల ప్రొబేషన్ పీరియడ్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా మీరు నిర్వర్తించగలిగే విధులపై పూర్తి స్థాయి అవగాహన పెంచుకోవాలన్నారు. ఎక్కడా అక్రమార్జనకు పాల్పడకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ గౌరవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ గంగాధర గౌడ్, కలెక్టరేట్ ఎఒ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సిఎం గారూ.. జీతాలు, పెన్షన్ల బటన్ నొక్కండి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు, పెన్షన్ బటన్ నొక్కాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, అధ్యక్షులు మాదన విజయ కుమార్, ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు కోరారు. శుక్రవారం యుటిఎఫ్ జిల్లా కార్యా లయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు జీతభత్యాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వ పాలనలో భాగమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన జీతభత్యాలకు నిధులు ఉంచుకుని మిగిలిన ఆదాయ వనరులను ప్రజా సంక్షేమ పథకాల అమలుకు ఖర్చు చేస్తాయని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో నిధులను దారి మళ్లిస్తూ వాటిని అమలు చేస్తున్న ఉద్యోగులకు అన్యాయం చేయడం బాధాకరమని తెలిపారు. ఉద్యోగులు లేకుండా ఏ ప్రభుత్వమూ పరిపాలన నిర్వహించలేదనే సత్యాన్ని ఈ ప్రభుత్వం మరిచిపోయి వ్యవహరించడం శోచనీయమని పేర్కొన్నారు. అన్ని పథకాలకు బటన్ నొక్కి ముఖ్యమంత్రి మరి జీతాల బటన్ ఎప్పుడు నొక్కుతారోనని ఉద్యోగులంతా ఎదురుచూసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు, పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కిరణ్ కుమార్, సిద్ధయ్య, సి.వి. రమణ, ఎం. శ్రీనివాసులు, గోపీనాథ్, రంగనాయకులు పాల్గొన్నారు.


తేక్వాండోలో ఉర్దూ విద్యార్థులకు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్. అఫ్జల్ బాషా, షేక్ ఉమర్ హుస్సేన్, షేక్ ముస్తఫా, షేక్ ఫజలుర్ రహీం ఓపెన్ నేషనల్ తేక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పసిడి పథకాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పలత అన్నారు. శుక్రవారం బెంగుళూరు నగరంలోని యశ్వంతపురం కబడ్డీ స్టేడియంలో నేషనల్ ఓపెన్ తేక్వాండో పోటీలు డిసెంబర్ 3,4 తేదీలలో మాస్టర్ సిపి పెంచలయ్య, రవికుమార్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి దాదాపు 700 మంది విద్యార్థులు తేక్వాండో పోటీల్లో పాల్గొన్నారు. నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మాస్టర్ జంషీర్ వద్ద శిక్షణ పొంది వివిధ విభాగాలలో పసిడి పథకాలు సాధించారు.

ఉచిత దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల



విద్యార్థులతో చిత్తా దంపతులు

మండలంలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకులు చిత్తా దంపతులు డాక్టర్ గీత, తోమస్‌రెడ్డి వెంకటాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అవర్ లేడీ ఆఫ్ ఫాతిమా ప్రాథమిక పాఠశాల, చిత్త శౌరి రెడ్డి మెమోరియల్ పాఠశాలలో చదువుతున్న బాలబాలికలు 820 మందికి క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని శుక్రవారం ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థీ క్రమశిక్షణగా మెలగాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - బ్రహ్మంగారి మఠం



పోచంరెడ్డి సుధాకర్ రెడ్డి (ఫైల్‌ఫొటో)

మండలంలోని సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోచంరెడ్డి సుధాకర్ రెడ్డి (37) అనే రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసు కున్నాడు. మృతుడు గ్రామంలో తెలిసిన వారు, బ్యాంకుల వద్ద నుంచి సుమారు రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు అప్పులు చేసి తనకున్న 9 ఎకరాల పొలంలో మిరప, పత్తి, వరి, వంగ వంటి పంటలు సాగు చేశాడు. సరైన దిగుబడి రాకపోవడం, వచ్చినా గిట్టుబాటు ధర లేకపోవడంతో వ్యవసాయంలో నష్టం వచ్చింది. చేసిన అప్పులకు వడ్డీలు పెరగడంతోపాటు రుణ దాతల నుంచి ఒత్తిడి పెరిగింది. దీంతో ఒక ఎకరాన్ని ఉంచుకుని మిగిలిన 8 ఎకరాల పొలాన్ని అమ్మి కొంత అప్పులు తీర్చాడు. అయినప్పటికీ అప్పులు తీరకపోవడంతో ఉన్న ఎకరాన్నీ రూ. 4 లక్షలకు తాకట్టు పెట్టాడు. ఒక వైపు కుటుంబ పోషణ భారం కావడం, మరో వైపు వ్యవసాయంలో నష్టం వాటిల్లి అప్పులు అధికం కావడంతో తీవ్ర మనస్థాపం చెంది బుధవారం పొలం వద్ద పురుగులమందు సేవించాడు. ఇంటి వచ్చి తన తల్లితో పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ రోజుకు రూ. 60 వేలు ఖర్చు రావడం, 15 రోజులు ఉం డాలని వైద్యులు చెప్పడంతో అంత వ్యయం భరించే స్థోమత లేక కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, తల్లి ఉన్నారు.

విద్యుదాఘాతంతో మరో రైతు..



మృతిచెందిన బాలిరెడ్డి

మైలవరం : మండల పరిధిలోని దొడియం గ్రామానికి చెందిన చల్లా బాలిరెడ్డి (69) అనే రైతు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. మృతుడు పొలానికి నీరు పెట్టడానికి వెళ్లాడు. మోటర్ స్విచ్ ఆన్ చేసే సమయంలో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య వెంకట సుబ్బమ్మ ఉన్నారు.

నేడు సిఐటియు 5వ నగర మహాసభలు

కడప అర్బన్ : సిఐటియు నగర 5వ మహాసభలు స్థానిక సిఐటియు జిల్లా కార్యయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని నాయకులు పి. చంద్రారెడ్డి, డి.ఎం. ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం వారు రవీంద్రనగర్, సంధ్యసర్కిల్, కార్మికుల అడ్డాల వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్మికుందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట రాముడు,లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహాసభ కరపత్రాలు పంపిణీ చేసిన సిఐటియు నాయకులు

మానవ హక్కులపై అవగాహన అవసరం : జడ్జి

కడప : రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను ప్రతి ఒక్కరు చదివి అవగాహన కల్పించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత సూచించారు. శుక్రవారం మానవహక్కుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సాటిలైట్ సిటీలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. స్థానికులకు మావన హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాది చంద్రకాంతమ్మ, దాదాస్ సంస్థ ప్రెసిడెంట్ రవికుమార్, సాటిలైట్ సిటీ సుబ్బిరెడ్డి రవికుమార్, వాలంటరీ రజియా, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

చర్చి ప్రాంగణంలో ఫుడ్ కోర్టు నిర్మాణం సరికాదు

కడప అర్బన్ : మరియాపురం కేడిడ్రిల్ చర్చ్ ప్రాంగణం వద్ద ఫుడ్ కోర్ట్ నిర్మించాలని అధికారులు తలపెట్టాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి పొలిట్ బూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. శుక్రవారం చర్చ్ ఫాదర్ బీరుసు రాజా, కమిటీ సభ్యులు పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చర్చ్ వారికీ పూర్తి మద్దతుగా ఉంటానని భరోసా కల్పించారు. వైసీపీ నాయకులకు ఖాళీ స్థలం కనిపిస్తే అక్రమించేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ క్రైస్తవుల ఆస్తులను కాపాడుతుందని పేర్కొన్నారు. హై కోర్ట్ ద్వారా స్టే తెచ్చుకుని పనులు జరగకుండా ఆపడం అధికార పార్టీ నాయకులకు చెంప పెట్టు అన్నారు. కార్యక్రమ లో టిడిపి స్టేట్ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి, ఎం. పి. సురేష్, రాజశేఖర్, సభ్యులు అల్ఫన్స్, భాస్కర్, జోసెఫ్, మాజీ ఎంపిటిసి జోసెఫ్, ప్రదీప్, జిలాని బాష పాల్గొన్నారు.

వైవీయూలో 21 మందికి ఉద్యోగోన్నతులు

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో 21 మంది అధ్యాపకులకు ఉద్యోగోన్నతులు లభించాయి. 19 మంది సహా ఆచార్యులు ఆచార్యులుగా, మరో ఇద్దరు సహాయ ఆచార్యులు సహ ఆచార్యులుగా నియమితులయ్యారు. ఇటీవలే ముఖాముఖి నిర్వహించి పాలకమండలి ఆమోదం ో శుక్రవారం పదోన్నతులు జాబితాను వి సి ఆచార్య మునగల సూర్య కళావతి, రిజిస్టర్ ఆచార్య దుబ్బాక విజయ రాఘవ ప్రసాద్ ధ్రువీకరించారు. ఈ సందర్భంగా నూతన ఆచార్యులను సహా ఆచార్యులను వి సి, రిజిస్ట్రార్ అభినందించారు.

పరీక్ష గడువును పెంచాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-అట్లూరు

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్యను పెంచడంతోపాటు అభ్యర్థులు వయోపరిమితిని, పరీక్ష సమయం గడువును పెంచాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వై.ఎస్. జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం 6,700 ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని, ఆ ప్రకారం మూడేళ్లకు 20, 100 పోస్టు విడుదల చేయాల్సి ఉందని చెప్పారు. మాటతప్పం, మడమ తిప్పం అంటూ నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారని పేర్కొన్నారు. ఉద్యోగాల సంఖ్యను 6,500 నుండి 21 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల నుంచి నోటిఫికేషన్లు లేకపోవడంతో లక్షలాదిమంది డిగ్రీలు పీజీలు చదువుకొని సంవత్సరాల తరబడి శిక్షణ తీసుకుని ఎదురు చూస్తున్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అభ్యర్థుల వయోపరిమితిని ఉద్యోగాల సంఖ్యను పరీక్ష సమయాన్ని కనీసం 3 నెలలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులందరూ ఏకమై ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాడుతామని హెచ్చరించారు. సమావేశంలో అట్లూరు మండల డివైఎఫ్ఐ నాయకులు నాని , సురేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

భూ వివాదాలు పరిష్కారం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-చెన్నూరు



పత్రం అందజేస్తున్న ఎంఎల్ఎ రవీంద్రనాథరెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష' పథకం ద్వారా భూవివాదాలు పరిష్కారమవుతాయని ఎంఎల్ఏ రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొక్కరాయపల్లిలో రైతులకు భూ రక్ష పత్రాలనుపంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల తరువాత రాష్ట్రంలో భూముల రీ సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా కొకరాయి పల్లెలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. అధికారుల సమన్వయ కృషితో డ్రోన్ల సహాయంతో 83 సర్వేనెంబర్లకు సంబంధించి 157 ఖాతాదారులకు సంబంధించిన భూములు అన్నిటిని సర్వే చేయించామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పుల్లారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ చింతల శోభ, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఆర్, తహశీల్దార్ పటాన్ అలీ ఖాన్, ఎంపీడీవో జాన్ వెస్లీ, సర్వేయర్ సోమ శేఖర్, వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, సర్పంచులు తుంగ చంద్రశేఖర్ యాదవ్ ,సిద్దిగారి వెంకటసుబ్బయ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, రైతులు ప్రజలు పాల్గొన్నారు. **వైసిపి నాయకుడికి పరామర్శ..** మండల వ్యవసాయ సలహా మండీల సభ్యులు నీలం వెంకటసుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో వెన్నెముకకు ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ ఆయన్ను పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.

మానసిక ధైర్యంతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి-చెన్నూరు

విభిన్న ప్రతిభావంతులు ఎలాంటి ఒత్తిళ్లకు కుంగిపోకుండా మానసిక ధైర్యంతో ముందుకు సాగాలని విభిన్న ప్రతిభావంతుల సంఘం గౌరవాధ్యక్షులు ఆవుల బసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దాతల సహాయ సహకారంతో శుక్రవారం ఆది గాయత్రి వికలాంగ సంఘం అధ్యక్షులు వాసం వెంకటేశ్వర్లు, రామాయణం రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాయ ఆవరణలో ఘనంగా వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుందేటి చిన్న వెంకటసుబ్బయ్య ,చింతకుంట మహేష్ రెడ్డి, దాడి చంద్ర ఓబుల్ రెడ్డి, రమణ వికలాంగ సభ్యులందరూ పాల్గొన్నారు

విద్యార్థినుల ర్యాలీ

ప్రజాశక్తి-కడప అర్బన్

శ్రీ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాలలోని మహిళా సాధికారత కమిటీ, ఎన్ఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థినులు, బాలికలపై చోటు చేసుకుంటున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సబ్బలక్షుమ్మ మాట్లాడుతూ సమాజంలో బాలికలను బాలురతో సమానంగా పెంచి విద్యను అందించడం వల్ల ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. బాలిక విద్య ద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సాధికారిక కమిటీ కన్వీనర్ స్వరూప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్.జి.విజయలక్ష్మి దేవి, డాక్టర్.పి.శచీ దేవి, రిజ్వాన, సునీత మొదలైన అధ్యాపకులు ర్యాలీలో పాల్గొన్నారు.

ఆర్‌టిపిపిలో నిరసనలు ఉధృతం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని ఆర్‌టిపిపిలో కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న నిరసనలు రోజురోజుకు ఉధృతమవుతున్నాయి. వారు చేపట్టిన నిరసనలు శుక్రవారానికి 19వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా చీఫ్ ఇంజనీర్ కార్యాలయ పరిపాలన భవనం ముందు మధ్యాహ్నం గంట పాటు లంచ్ అవర్ డెమోస్ట్రేషన్ చేపట్టారు. విధులకు వెళ్లకుండా జిఒ 163ను అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జెఎసి నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని, లేనిపక్షంలో జరుగబోవు పరిణామాలకు యాజమాన్యం, ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సిఇ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

డిప్యూటీ తహశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెగ్యులర్ డిప్యూటీ తహశీల్దార్‌గా మౌనిక, రీ సర్వే డిటీగా సాయి సౌజన్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మౌనిక కడప కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై డిటీగా వచ్చారు. సాయి సౌజన్య ముద్దనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పని చేస్తూ రీ సర్వే డిటీగా ఉద్యోగోన్నతి పొందారు. ఇక్కడ డిటీగా పనిచేస్తున్న సాంబశివరావు విజయవాడ సచివాలయానికి బదిలీ అయ్యారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని ఉప్పలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో వీరు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. కడప స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. హై జంపులో బి.యశ్వంతి, వి.మోక్షిత ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. త్రో బాల్‌లో వి.మోక్షిత, బి.భరత్‌కుమార్ రెడ్డి, క్రికెట్‌లో సి.ఆదిత్య రాణించారని ఆయన వివరించారు. వీరిని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నిర్మాణ పనులు వేగవంతం : కమిషనర్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ఆదేశించారు. వార్డుల్లో జరుగుతున్న నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్, వైసిపి నాయకులు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ జగన్నాథ్

వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

పులివెందుల రూరల్ : సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైయస్ భారతి జన్మదిన సందర్భంగా శుక్రవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని లీలావతి వృద్ధాశ్రమంలో స్థానిక సుభద్ర దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వేంపల్లె : సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైసిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిటిసి భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి కట్ చేసి పంచిపెట్టారు. ఎంపిపి లక్ష్మి గాయత్రీ, వైస్ ఎంపిపి మెహతాజ్, ఎంపిటిసిలు రహంతుల్లా ఖాన్, కటిక చంద్రశేఖర్, గోగుల కొండయ్య, మిట్టా శ్రీనివాసులు, మణిగోపాల్‌రెడ్డి, పద్మా జయలక్ష్మిదేవి, సర్పంచులు మునేష్, రామగంగిరెడ్డి, నాగరాజు, మల్లయ్య, పాల్గొన్నారు.



ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న సుభద్ర

నేడు నూతన పశువుల సంత ప్రారంభం

మైదుకూరు : మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన పశువుల సంతను శనివారం ప్రారంభిస్తున్నట్లు మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి వస్తున్నారన్నారు. ఈ సంత అందరికీ అనువుగా అందుబాటులో ఉంటుందన్నారు.

క్రైం కార్నర్

మైలవరం కాలువలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని కొత్త గోపులాపురం గ్రామ సమీపంలోని మైలవరం కాలువలో ప్రమాదవశాత్తూ పడి యువకుడు మృతి చెందిన ఘటన కలమల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. జమ్మలమడుగు పట్టణం టెక్కయి చేను వీధికి చెందిన కొమ్మెర్ల మహమ్మద్ ఫయాజ్ అలియాస్ దాదా (27) అనే వ్యక్తి చిలమకూరులోని తన అమ్మమ్మ గారి ఇంటికి ఈనెల 7న బయల్దేరాడు. దారి మధ్యలో మైలవరం కాలువ మీద మద్యం సేవించాడని, ఆ మత్తులో ప్రమాదవశాత్తూ కాలువలో పడిపోయాడని తెలిపారు. శుక్రవారం ఉదయం పొలానికి వెళ్లిన రైతులు కాలవలో ఉన్న మృతదేహాన్ని గమనించిన స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి నీలం పూజిత ఆదేశాల మేరకు అందిన సమాచారంతో పులివెందుల-కడప రోడ్డు సర్కిల్‌లో చందమామా డాబా వద్ద వాహనాలు తనిఖీలు చేయగా, మారుతి సుజుకి స్విఫ్ట్ ఎపి 39 హెచ్‌క్యూ 2155 అనే కారులో 114 కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓల్డ్ అడ్మిరల్ లీటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. కారు, మద్యం బాటిళ్లు సీజ్ చేశామన్నారు. మద్యం తరలిస్తున్న చావిడి రామాంజనేయులు అలియాస్ అంజి అనే వ్యక్తిని అరెస్టు చేసి, పులివెందుల మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామన్నారు. 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కళ్యాణ్‌కుమార్, సిబ్బంది నాగేశ్వర్‌రెడ్డి, విగ్నేశ్వర్‌తోపాటు ఆర్ఐలు ఓబులేసు, శివప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

అర్హులకు సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం ఎంపిపి లక్ష్మీగాయత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి, ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి అధికారి పనిచేయాలన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో మందుల కొరత లేదన్నారు. ఎక్సేరే మిషన్, అల్ట్రా సౌండ్‌కు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కొత్త మర్చురీ గదిని నిర్మించాలన్నారు. పాత స్టేట్ బ్యాంకు వీధిలో 104 వాహనం పెట్టాలని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ కోరారు. ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వ పనులకు చెందిన రూ.1కోటి 60 లక్షలు మంజూరైనట్లు ఎపిఎం చంద్రశేఖర్ చెప్పారు. రైతులు ప్యాక్ హౌస్ నిర్మాణాలు చేపట్టి 7నెలలు పూర్తయినా ఇంత వరకు బిల్లులు మంజూరు చేయలేదని ఎంపిటిసి కొండయ్య చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ చెప్పారు. బక్కన్నగారిపల్లెలోని రైతు భరోసా కేంద్రాంలో రెండు నెలల నుండి ఎరువులు అందుబాటులో లేవని సర్పంచు మల్లయ్య అధికారుల దృష్టికి తెచ్చారు. నారాయణ పాఠశాల యాజమాన్యం మురుగు దొడ్లు పైపులైను మూలవంకలో పెట్టడంతో మురికి నీరు అంతా మూలవంక నుండి పాపాఘ్ని నదిలో వేసిన తాగునీటి ఫిల్టర్ వద్దకు చేరుతున్నట్లు ఎంపిటిసి కొండయ్య ఫిర్యాదు చేశారు. యాజమాన్యంకు నోటీసు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డిని జడ్‌పిటిసి ఆదేశించారు. ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేసిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎంపిపి లక్ష్మి గాయత్రీ సూచించారు. లేదంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసిలు రహంతుల్లా ఖాన్, శ్రీనువాసులు, వైస్ ఎంపిపి ముబీనా, ఎపిఎం బాలస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రమేష్, హౌసింగ్ ఎఇ సుకుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తెల్లజాతి పశువుల్లో అధికంగా లంపీ స్కిన్ వ్యాధి

ప్రజాశక్తి - చాపాడు

తెల్లజాతి పశువులకు లంపిస్కిన్ వ్యాధి అధికంగా సోకుతుందని చిన్నగురవలూరు పశువైద్యాధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మొర్రాయపల్లె గ్రామంలో శుక్రవారం పశువులకు ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచు వై శ్రీనువాసుల రెడ్డి ప్రారంభించారు. పశువైద్యాధికారి పశువులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ లంపిస్కిన్ వ్యాధిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జొన్న, సజ్జ, మొక్కజొన్న, చొప్ప లేనప్పుడు 6-8 కిలోల ఎండుగడ్డిని మేతగా వాడితే పాలలో వెన్నశాతం తగ్గకుండా ఉంటుందన్నారు. పొదుగు వాపు వ్యాధి లక్షణాలు గురించి, ప్రస్తుత వాన కాలం పశువులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. వైద్యశిబిరంలో 44 పశువులకు సాధారణ చికిత్సలు, 126 గొర్రెలు మేకలకు, 22 గర్భకోశ సంబంధమైన వ్యాధులను పరీక్షించారు. కార్యక్రమంలో విఎల్ఓ లక్ష్మీ మునెయ్య, విహెచ్ఎ శివ, రిలయన్స్ జిల్లా ప్రతినిధి అమీర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



రైతులకు మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనువాసులరెడ్డి

లింగ వివక్షను రూపు మాపాలంటూ ర్యాలీ

ప్రజాశక్తి - ముద్దనూరు

లింగ వివక్షను రూపు మాపేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఐసిడిఎస్ సిడిపిఒ ముంతాజ్ బేగం కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం మహిళా మండలి సమాఖ్య ఆధ్వర్యంలో వెలుగు ఇన్‌ఛార్జిలు ఎపిఎం ఇబ్రహీం అధ్యక్షతన లింగ వివక్షపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ రమణారెడ్డి, ఎంఇఒ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ లింగ వివక్ష కారణంగా సమాజంలో మహిళలు వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. లింగ భేదం లేకుండా సమానంగా చూస్తే ఎలాంటి నేరాలు జరగవన్నారు. బాలికల, మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ ఆంజనేయులు, మహిళా పోలీసులు, సిసిలు, ఇసి, యానిమేటర్లు, విఒఎలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, మహిళలు

ప్రాధాన్యత పనులను గుర్తించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - చాపాడు

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా ప్రాధాన్యతగల పనులను గుర్తించాలని ఎంపిపి టి.లక్ష్మయ్య సూచించారు. స్థానిక మండల సభా భవనంలో శుక్రవారం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రణాళిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని శాఖల సమన్వయంతో అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత పనులను ఎంపిక చేయాలన్నారు. ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి చర్చించాలన్నారు. అభివృద్ధి ప్రణాళిక రిసోర్స్ పర్సన్ జానకిరామ్ సభ్యులకు వివరించారు. హార్ట్ ఫుల్ నెస్ సిబ్బంది సభ్యులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్షుమయ్య

సమస్యల పరిష్కారానికే జగనన్న భూ రక్ష పథకం

ప్రజాశక్తి - చాపాడు

వందల ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే జగనన్న భూ రక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వెంగనవారిపల్లె గ్రామానికి సంబంధించి అన్నవరం గ్రామంలో రైతులకు భూ రక్ష పథకం పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు మొబైల్ కోర్టులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభాని, ఎంపిపి టి.లక్ష్మయ్య, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మడూరు వినయ్‌కుమార్ రెడ్డి, జడ్‌పిటిసి భర్త శాంతరాజు, సర్పంచు పీరయ్య, ఎంపిటిసి సీమోన్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మైలవరం : మండల పరిధిలోని నవాబుపేట గ్రామ పంచాయతీ దుగ్గనపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి రైతులకు భూ రక్ష పథక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి భూ సర్వే జరగకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సావిత్రమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారపు రెడ్డి శివగురివిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి మహాలక్ష్మి, చరిత బిల్డర్స్ అధినేత చెన్నకేశవరెడ్డి, ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, తహశీల్దార్ తిరుపతయ్య, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు



భూ రక్ష పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించడమే ధ్యేయం

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు కెఎల్ యూనిర్సిటీ జాతీయస్థాయి ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ అడ్మిషన్ విభాగం డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఐఎంఎ హాలులో శుక్రవారం పోటీ పరీక్షలకు చెందిన గోడ పత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో 2023-24 సంవత్సరానికి గాను ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్షను డిశంబర్ 18 నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో జరిగే ఈ పరీక్షలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ అందజేయనున్నట్లు తెలిపారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌళిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని అనేక ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని అన్నారు. వందశాతం క్యాంపస్ ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జోనల్ హెడ్ డాక్టర్ రఘు, శివరామకృష్ణ, తిమ్మారెడ్డి, కళ్యాణ్‌బాబు, పట్టణంలోని జూనియర్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

వేంపల్లె : చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరచాలని జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి సూచించారు. క్రీడా సంబరాల్లో భాగంగా జిల్లాస్థాయిలో మొదటి స్థానాన్ని నిలిచిన కబడ్డీ టీం క్రీడాకారులకు ఆయన క్రీడా దుస్తులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి మాట్లాడుతూ నగరిలో జరిగే కబడ్డీ పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచాలని కోరారు. ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ జోనల్ స్థాయిలో డిసెంబర్ 12, 13 తేదీల్లో చిత్తూరు జిల్లాలోని నగరిలో మంత్రి ఆర్‌కె రోజా ఆధ్వర్యంలో జగనన్న క్రీడా సంబరాలు గమనిక చెప్పారు. రాష్ట్రస్థాయి కబడ్డీ విజేతకు రూ.5 లక్షలు నగదు బహుమతి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, ఓబులేసు, ధర్మారెడ్డి, శ్రీను, సీనియర్ క్రీడాకారులు రవిశంకర్, నాగేంద్ర, కబడ్డీ జట్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో రాష్ట్ర స్థాయికి శ్రీచైతన్య విద్యార్థులు

జిల్లాస్థాయిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గండి గురుకుల పాఠశాలలో జరిగిన వాలీబాల్ పోటీల్లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. ఆ విద్యార్థులను శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయికి తమ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

పత్తి పంట దగ్ధం : రూ.5 లక్షలు నష్టం

వేంపల్లె : కౌలుకు భూమి తీసుకొని సాగు చేసిన పత్తి పంట అగ్నికి దగ్ధమైనట్లు బాధిత రైతు దస్తగిరి వాపోయాడు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.5లక్షల నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. గురువారం రాత్రి పత్తి పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు బాధితులు తెలిపారు. అయిదు క్వింటాళ్ల పత్తిని కోసి బస్తాల్లో వేసి ఉంచిన పత్తి కూడా కాలిపోయిందని తెలిపారు. ఎకరాకు రూ.30 వేలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఎకరాకు దాదాపు 7 క్వింటాళ్లు పత్తి దిగుబడి వచ్చే సమయంలో పంట కాలిపోవడంతో మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు పంటను పరిశీలించినట్లు రైతు తెలిపాడు.

సైబర్ నేరాల నివారణ, జాగ్రత్తలపై అవగాహన

చాపాడు : సిబిఐటి కళాశాలలో శుక్రవారం ఇంజనీరింగ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎస్ఐ డాక్టర్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని, సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలన్నారు. సైబర్ నేరగాళ్ల ద్వారా సెల్ ఫోన్‌లో వచ్చే సమాచారం మోసపూరితమైనవని, వాటికి గురి కాకూడదన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించడం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

హెచ్ఐవి పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

హెచ్ఐవి, టిబి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఫీ పాషా పేర్కొన్నారు. స్థానిక సబ్‌జైల్‌లో ఎపి రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఎస్.నవీన్‌కుమార్ ఆదేశాల మేరకు హెచ్ఐవి, టిబి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సబ్ జైల్లో ఉన్న ప్రతి ఖైదీతో ఆయన మాట్లాడుతూ వారి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. అవసరమైన సలహాలిచ్చారు. ఐసిటిసి కౌన్సిలర్ వి.ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ ఖైదీలందరూ రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. మన ప్రభుత్వ ఆసుపత్రిలో లింక్ ఎఆర్‌టిలో ఉచితంగా మందులు సూపరింటెండెంట్ కల్పించారు. కార్యక్రమంలో జైల్ హెడ్ వార్డెన్ కమలాకర్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రఫీపాషా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - చక్రాయపేట

విద్యుత్ సబ్ స్టేషన్ల మరమ్మతుల కారణంగా శనివారం మండలంలోని చక్రాయపేట, మహదేవపల్లి, కె.రాజుపల్లి, కె.ఎర్రగుడి, సిద్దారెడ్డిపల్లె గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో కోత ఉంటుందని ఆ శాఖ ఎఇ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అసౌకర్యాన్ని రైతులు, ప్రజలు గమనించాలని ఎఇ కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ప్రజాశక్తి - ఖాజీపేట

విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వైద్యులు సూచించారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బాలుర వసతి గృహ విద్యార్థులకు శుక్రవారం వసతి గృమ సంక్షేమాధికారి లక్కినేని బాబు పర్యవేక్షణలో డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో వైద్యులు భాస్వంత్‌కుమార్ రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు రక్త గ్రూపు పరీక్షలు, ఎత్తు, బరువు, చిరు వ్యాధుల చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో ఖాజీపేట మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం పబ్లిక్ హెల్త్ నర్స్ అరుణకుమారి, సూపర్‌వైజర్స్ సునీల్‌కుమార్, కృష్ణప్రియ, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గా ప్రసాద్, వసతి గృహ సంక్షేమధికారులు ఎల్.బాబు, పట్టాభి సీతారామరాజు, ఎంఎల్‌హెచ్ పి.కీర్తి, వైద్య సిబ్బంది శివనాగమణి, పక్కృతమ్మ, ఆశ కార్యకర్తలు దేవి, సరళ, హాస్టల్ సిబ్బంది ఓబులేసు, శ్రీనివాసులు ఓబయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తహీనత సమస్య రాకూడదు

ప్రజాశక్తి - చాపాడు

గర్భిణుల్లో చాలా మందికి రక్తహీనత సమస్య ఉంటుందని, అది రాకుండా చూసుకోవాలని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ సూచించారు. చాపాడు పిహెచ్‌సిలో ప్రధానమంత్రి మాతృత్వ యోజన పథకం ద్వారా శుక్రవారం గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనత నివారణకు పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని సూచించారు. పిహెచ్‌సిలో మహిళా వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రసవానికి పిహెచ్‌సికి రావాలని కోరారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులకు ప్రొద్దుటూరు డివిజన్ ఎన్‌జిఒ అధ్యక్షులు రఘురామిరెడ్డి భోజన ఏర్పాటు చేశారు. ఎన్‌జిఒ నాయకులు రామసుబ్బయ్య, సిబ్బంది సరస్వతి, క్లస్టర్ పర్యవేక్షకులు భాస్కర్, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి రాజేష్‌కుమార్

ప్రతి గడపకూ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

ముద్దనూరు : ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి, ఉప ఎంపిపి పుష్పలతతో కలిసి ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో నాడు-నేడు ఫేస్-2 నిధులు రూ.16 లక్షలతో నిర్మిస్తున్న అంగన్వాడీ కేంద్రం భవనానికి, సిఎండిఎఫ్ నిధులు రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమణారెడ్డి, సిడిపిఒ ముంతాజ్ బేగం, మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, సర్పంచులు భారతి, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు విశ్వనాథ రెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటేష్, ప్రభాస్, ఓబయ్య, గోవర్ధన్‌రెడ్డి, రామచంద్ర, ఆదినారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి, మునిరెడ్డి పాల్గొన్నారు.

తినేముందు చేతులు శుభ్రం చేసుకోవాలి

ఎర్రగుంట్ల : ఆహారం తినే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సిఒలు వసంత్, విమల సూచించారు. పట్టణ పరిధిలోని మెప్మా కార్యాలయంలో శుక్రవారం చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా పొదుపు సంఘాల మహిళలకు సమావేశం ఏర్పాటు చేసి పరిశుభ్రత గురించి వివరించారు. అనంతరం మెప్మా కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురికి చేతులతో ఆహార పదార్థాలు తినకూడదన్నారు. ఆర్‌పిలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

లింగాల : లబ్ధిదారులు తమ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని పులివెందుల ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. మండలానికి 1,203 ఇళ్లు మంజూరయ్యాయని, కొన్ని పూర్తికావచ్చాయని, మిగిలినవి కూడా జూన్ ఆఖరికి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, హౌసింగ్ ఎఇ పాల్గొన్నారు.